



చుక్క

పీటర్ రేనాల్డ్



చుక్క

పీటర్ రేనాల్డ్

డ్రాయింగ్ పీరియడ్ అయిపోయింది.
కానీ వాష్టీ ఇంకా తన కుర్చీలోనే కూర్చుని ఉంది.

ఆమె కాగితం ఇంకా తెల్లగానే ఉంది.





ఆమె టీచర్ వంగి ఆ కాగితాన్ని చూశారు.

“అరే! మంచు తుఫానులో తెల్ల ఎలుగుబంటిని
ఎంత బాగా వేశావు,” ఆమె అన్నారు.

“నాకు డ్రాయింగ్ అస్సలు రాదు!” వాష్టీ అంది.



వాష్తీ వాళ్ల టీచర్ నవ్వారు.

“సరే, ఒక్క చుక్క వెయ్యి.

అప్పుడు చూద్దాం ఏమవుతుందో.”




అప్పుడు వాష్తి పెన్నుని కిందకల్లా పట్టుకుని
కాగితం మీద గట్టిగా పొడిచింది.

“ఇదిగో చుక్క!”



ఆ కాగితాన్ని చేతిలోకి తీసుకుని
ఎంతో శ్రద్ధగా చూశారు టీచరు.
"ఊ...!"



ఆ బొమ్మని వాష్తికి ఇచ్చి,
"ఇప్పుడు దీని మీద సంతకం చెయ్యి,"
అన్నారు టీచరు.

వాష్టి ఒక్క క్షణం ఆలోచించింది.


“నాకు బొమ్మలు వెయ్యటం రాకపోవచ్చు,
కానీ నా పేరు రాయటం వచ్చు.”



మళ్లీ వారం డ్రాయింగ్ తరగతికి వెళ్లినప్పుడు
టీచరు కుర్చీ వెనకాల గోడకి వేలాడదీసి ఉన్న
బొమ్మను చూసి వాష్టి ఆశ్చర్యపోయింది.


అది తన బొమ్మ – తాను వేసిన చుక్క బొమ్మ!

ఆ బొమ్మ బంగారు రంగు ఫ్రేంలో ఉంది!





"అరే! నేను ఇంతకంటే చక్కని చుక్కలు వెయ్యగలనే!"



అప్పుడు ఆమె చాలా రోజులుగా తెరవని తన
రంగుల డబ్బాని తెరిచింది.
తరవాత చుక్కలు వెయ్యటంలో మునిగిపోయింది.




వాష్టి ఎన్నో రంగుల చుక్కలు గీసింది.

పసుపు పచ్చ చుక్క.

ఆకుపచ్చ చుక్క.

ఎర్ర రంగు చుక్క.

నీలం రంగు చుక్క.



ఎర్ర రంగుతో నీలి రంగు కలిసింది. అప్పుడు వంగ రంగు చుక్కని వాష్టి గీసింది.

వాష్టీ తన ప్రయోగాలను కొనసాగించింది. అంతులేని రంగులతో చుక్కలు గీసింది.



“చిన్న చుక్కలు గీయగలిగితే పెద్ద చుక్కలు కూడా గీయగలుగుతాను,” అనుకుంది వాష్టి.

అప్పుడు ఆమె పెద్ద కాగితాల మీద పెద్ద బ్రష్షులతో పెద్ద పెద్ద చుక్కలు గీయసాగింది.

చుక్కలో రంగు వెయ్యకుండానే ఒక పెద్ద చుక్క గీసింది.





కొన్ని వారాల తరవాత బడిలో జరిగిన కళా ప్రదర్శనలో
వాష్టి చుక్కలు అందరినీ ఆకర్షించాయి.

తననే చూస్తున్న ఒక చిన్న పిల్లవాడిని వాష్టి
గమనించింది.

“నువ్వు బొమ్మలు బాగా వేస్తావు.
నేను కూడా బొమ్మలు వెయ్యగలిగితే ఎంత
బాగుంటుంది,” అతను అన్నాడు.

“నువ్వు వెయ్యగలవు,” వాష్టి అంది.
“నేనా! స్కేలు సహాయంతో కూడా నేను
తిన్నగా గీత గియ్యలేను.”



వాష్టి నవ్వింది.
అతనికి వాష్టి ఒక తెల్ల కాగితం ఇచ్చింది.
“గీత గీసి చూపించు,” అంది.

గీత గీస్తుంటే అతని చెయ్యి వణుకుతోంది.





అతను గీసిన వంకర టింకర గీతని
వాష్టి శ్రద్ధగా చూసింది.
తరవాత ఇలా అంది...

“ఇప్పుడు... సంతకం చెయ్యి.”



అయిపోయింది